# Gramin Krishi Mausam Sewa

District Level Agromet Advisory Bulletin
Acharya N.G. Ranga Agriculture University
Lam, Guntur, Andhra Pradesh
(Project Sponsored by IMD, Ministry of Earth Sciences, Govt. of India)

# Agromet Advisory Bulletin

**Date : 15-09-2020**

**Weather Forecast of CHITTOOR(Andhra Pradesh) Issued On : 2020-09-15(Valid Till 08:30 IST of the next 5 days)**

| Date (y-m-d) | Rainfall (mm) | Tmax (°C) | Tmin (°C) | RH I (%) | RH II (%) | Wind Speed (kmph) | Wind Direction (Degree) | cloud cover (Octa) |
|---|---|---|---|---|---|---|---|---|
| 2020-09-16 | 5.0 | 31.0 | 23.0 | 82 | 57 | 16.2 | 252 | 7 |
| 2020-09-17 | 10.0 | 31.0 | 23.0 | 83 | 59 | 14.9 | 252 | 8 |
| 2020-09-18 | 8.0 | 30.0 | 23.0 | 81 | 61 | 15.4 | 252 | 8 |
| 2020-09-19 | 10.0 | 30.0 | 22.0 | 81 | 61 | 18.0 | 257 | 8 |
| 2020-09-20 | 9.0 | 30.0 | 23.0 | 81 | 61 | 18.5 | 252 | 8 |

## Weather Summary/Alert:

Cloudy weather with light rainfall may prevail in the upcoming 5 days with maximum temp of 30-31°C and minimum temperature of 22-23°C.

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## General Advisory:

Farmers who are taking up paddy nurseries are advised to follow seed treatment. Soak the seed for 24 hr in carbendigem solution (3g/L of water) and take up nursery.

ప్రస్తుతం వరి నారు మడులు పోసుకునే రైతులు తప్పనిసరిగా 3 గ్రా. కార్బండిజెం కిలో విత్తనానికి చొ.న విత్తన శుద్ధి చేసి మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని చల్లుకోవాలి.

## SMS Advisory:

As there is rain forecast, farmers are advised to protect the harvested produce by covering with plastic sheets.

వర్ష సూచన ఉన్నది. వరి, వేరుశనగ కోత చేపట్టిన రైతులు కళ్ళాలపై వున్న ధాన్యం, కాయలను ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## Crop Specific Advisory:

| Crop(Varieties) | Crop Specific Advisory |
|---|---|
| GROUNDNUT | • The present weather conditions are favourable for leaf folder in late sown groundnut. To control spray chloripyriphos @ 2.5 ml. (or) quinalphos @ 2 ml. (or) novaluran @ 1 ml./L of water. • The present weather conditions are favourable for leaf spot in groundnut. To control spray Propikonazole 10 ml/ 10 L of water. |

| Crop(Varieties) | Crop Specific Advisory |
|---|---|
| | • ఆలస్యంగా విత్తి ప్రస్తుతం 30-40 రోజుల దశలో వున్న వేరుశనగలో ఆకుముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2 మి.లీ. (లేదా) నొవల్యురాన్ 1 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 10 మి.లీ./10 లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. |
| RICE | • Farmers who are taking up paddy nurseries are advised to follow seed treatment. Soak the seed for 24 hr in carbendigem solution (3g/L of water) and take up nursery. • The present weather conditions are favourable for stem borer and leaf folder in paddy. To control spray Chloripyriphos @ 2.5 ml (or) Cartaphydrochloride @ 2 g/L of water. • Farmers who are taking up paddy nurseries are advised to go for application of Carbofuron 3G granules in nurseries @ 160g/cent one week before transplanting. Farmers taking up transplanting of paddy are advised to do pinching of plants to prevent the stem borer attack in main field and leave the alley ways of 20 cm width for every 2m. |
| | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకునే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. కిలో విత్తనానికి 3 గ్రా. కార్బన్డిజెం/ లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 24 గంటలు చొ.న మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని చల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం జిల్లాలో వరి నారు మడులు పోసుకున్న రైతులు నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ గుళికలు సెంటుకు 160 గ్రా. చొప్పున వెదజల్లుకోవాలి. నాట్లు చేపడుతున్న రైతులు ప్రధాన పొలంలో కాండం తొలుచుపురుగు ఆశించకుండా నారు చివర్లు త్రుంచి నాటుకోవాలి. సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. వదిలి నాటుకోవాలి. |
| RICE | • Farmers who are taking up rice sowings with drum seeder are advised to take weed control at 2-3 DAS with Pyrazosulfuran Ethyl @80g/L of water per acre by mixing in 20 Kg sand and apply uniformly in the field. |
| | • ప్రస్తుతం జిల్లాలో డ్రమ్ సీడర్ తో నేరుగా వరి విత్తే రైతులు విత్తిన 3-5 రోజులప్పుడు కలుపు నివారణగా పైరజోసల్ఫ్యురాన్ఇథైల్ ఎకరాకు 80 గ్రా. చొప్పున ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావణాన్ని 20 కిలోల ఇసుకలో కలిపి సమానంగా వెదజల్లుకోవాలి. |
| FINGER MILLET | • The present weather conditions are favourable for blast in late sown finger millet. To control spray tricyclozole @ 0.5 g/L of water. |
| | • కొంత ఆలస్యంగా విత్తి కనిష్ట ఉష్ణోగ్రతలు తక్కువగా వున్న మండలాల్లో రాగి పంటలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లోజోల్ @ 0.5 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| TOMATO | • In view of rains Bacterial leaf spot in Tomato is likely to occur. To control spray copper hydroxide (cocide) @ 2.5-3 g./L of water. • As there is possibility of heavy infestation of fruit fly, use methyl uzinol traps @ 6/acre and spray malathion @ 2 ml./L along with small quantity of jaggery. • If the fruit fly incidence is heavy apply spray poison bait of protein hydrolysate @ 10g + malathion @ 2 ml./L of water along with jaggery. |
| | • వర్ష సూచన ఉన్నందున టమోట పంటలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు (లేక) ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా కాపర్ హైడ్రాక్సైడ్ (కొసైడ్) 2.5-3 గ్రా./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చెయ్యాలి. • పండు ఈగ కూడ అధికంగా ఆశించే అవకాశం వున్నదున మిథైల్ యుజనాల్ బుట్టలు ఎకరాకు 6 చొ.న అమర్చి మలథియాన్ 2 మి.లీ. మరియు కొంత బెల్లం లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. పురుగు ఉధృతి అధికంగా వుండి ఆడ పండు ఈగ కూడ ఉన్నట్లయితే ప్రోటీన్ హైడ్రోలైసేట్ 10 గ్రా. మరియు మలతయాన్ 2 మి.లీ. కొంత బెల్లము లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |

**Horticulture/vegetables Specific Advisory:**

| Horticulture/vegetables (Varieties) | Horticulture/vegetables Specific Advisory |
|---|---|

| Horticulture/vegetables (Varieties) | Horticulture/vegetables Specific Advisory |
|---|---|
| MANGO | • In view of intermittent rains where farmers has not taken up stem cuttings anthracnose leaf spot, black band disease and gummosis are likely to occur. To control apply any copper based fungicides along with 1% bordeaux paste after pruning the stems. • If these diseases are not controlled now, there is possibility of spread of these diseases to flowering stage and reduce the mango yields. |
| | • ప్రస్తుతం మామిడిలో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు కొమ్మ కత్తిరింపులు చేపట్టని తోటల్లో ఆంథ్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంధ్ర నాశిని మందులు 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. • పై తెగుళ్ళను ప్రస్తుతం నివారించనిచో ఇవి పూత దశలో కూడ వ్యాపించి దిగుబడులు తగ్గే అవకాశం వుంది. |
| BITTER GOURD | • The present weather conditions are favourable for fruit fly attack in bitter guard. To control install traps baited with cue lure @ 2 ml./L + malathion 2 ml./L. |
| | • ప్రస్తుతం కాకరలో పండు ఈగ నివారణకు క్యూలూర్ మరియు మిథైల్ యుజినాల్ 2 మి.లీ. కలిపి ఎర తయారు చేసి పొలంలో అమర్చుకోవాలి. |